క్లుప్తంగా

నిధుల మంజూరుకు వినతి

కందుకూరు: నియోజకవర్గ పరిధిలో రహదారులను అభివృద్ధి చేసేలా నిధులు కేటాయించాలని టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు ఏనుగు జంగారెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కోరారు. శనివారం ఆయన హైదరాబాద్‌లోని కోమటి రెడ్డి నివాసంలో మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు.

నూతన సీఐకి సన్మానం



కందుకూరు సీఐని సన్మానిస్తున్న నాయకులు

కందుకూరు: నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన మక్బూల్ జానీని శనివారం ధర్మసమాజ్ పార్టీ మండల నాయకులు కలిశారు. శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. సీఐని కలిసిన వారిలో పార్టీ మండల ఇన్‌చార్జి గూడూరు భాస్కర్, నాయకులు ఎర్ర ప్రవీణ్, గుల్వి మహిపాల్, పోతుగంటి అశోక్ ఉన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



అధ్యక్షుడు బుచ్చిరెడ్డి



ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ పంచాయతీ రాజ్ టీచర్స్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ ఫేజ్- 1 నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎం.బుచ్చిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఎ.వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎస్.నాగేశ్వరరావు, కోశాధికారిగా డి.సంతోష్, సంయుక్త కార్యదర్శి కె.రవీందర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా కె.అచ్యుత్‌రెడ్డి, జీ.మధుసూదన్ రెడ్డి, ఎం.శివకుమార్‌రెడ్డి, సలహాదారులుగా డి.సుభాషిణి, జి.కమలాకర్‌రావు, జి.మోహన్ రెడ్డి ఎన్నికయ్యారు. రాజకీయాలకు అతీతంగా కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.

సేవాగుణం ఎంతో గొప్పది

ఎంఈఓ శంకర్‌రాథోడ్



పాఠశాలకు వంట పాత్రలను అందజేస్తున్న శ్రీశైలం

షాద్‌నగర్ రూరల్: సమాజంలో సేవాగుణం ఎంతో గొప్పదని ఎంఈఓ శంకర్‌రాథోడ్ పేర్కొన్నారు. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఎలికట్ట ప్రాథమికోన్నత పాఠశాలకు శనివారం ఎంపీటీసీల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కావలిశ్రీశైలం వంట పాత్రలు, తరగతి గదికి చెత్త డబ్బాలు అందజేశారు. ఈ సందర్భంగా శంకర్‌రాథోడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాదృక్పథాన్ని అలవర్చుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. సమాజంలో ఎంతో మంది ధనికులు ఉంటారని, కానీ దానగుణం అందరిలో ఉండదన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు నిరుపేద విద్యార్థులే వస్తారని, వారికి కావాల్సిన వసతులను కల్పించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని చెప్పారు. జీవితంలో మనం ఎంత సంపాదించినా కలగని సంతృప్తి ఇతరులకు సేవ చేయడంలో కలుగుతుందన్నారు. విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాయిప్రసాద్‌యాదవ్, ప్రధానోపాధ్యాయురాలు సక్కుబాయి, ఉపాధ్యాయులు శ్రీదేవి, గీతమ్మ, అరుణ, బుగ్గమ్మ, జ్యోతిలక్ష్మి, మహేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు చిత్రపటం బహూకరణ



ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు చిత్రపటం బహూకరిస్తున్న అశోక్

షాద్‌నగర్ రూరల్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే అభిమాని లింగారెడ్డిగూడ అశోక్ ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అశోక్ ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్‌ను పూలమాలవేసి శాలువా కప్పి సత్కరించి ఆయన చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధికి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహ్మద్‌అలీఖాన్‌బాబర్, అందెమోహన్, సయ్యద్‌ఖదీర్ పాల్గొన్నారు.

వంద శాతం వసూలు

- ఇంటి పన్ను వసూలులో వేగం పెంచిన మున్సిపల్ అధికారులు
- ఇప్పటి వరకు 60శాతం పూర్తి
- అవగాహన కల్పిస్తున్న బిల్ కలెక్టర్లు

తుక్కుగూడ: మున్సిపాలిటీకి ఆదాయం పెంచేందుకు అధికారులు శ్రమిస్తున్నారు. ఓ వైపు ట్రేడ్ లైసెన్స్‌లు జారీ చేస్తూనే మరో వైపు ఆస్తి పన్ను వసూలులో వేగం పెంచారు. తుక్కుగూడ, మంఖాల్, రావిర్యాల, సర్దార్‌నగర్, ఇమామ్‌గూడ, దేవేందర్‌నగర్‌కాలనీ నివాసాల నుంచి, వ్యాపార సముదాయాల నుంచి 2023–24 ఆర్థిక సంవత్సరంలో రూ.5.22 కోట్ల ఆదాయం వసూలు లక్ష్యం పెట్టుకున్నారు. లక్ష్యాన్ని అధిగమించేందుకు అధికారులు బిల్ కలెక్టర్లకు దిశానిర్దేశం చేస్తున్నారు.

60 శాతం వసూళ్లు

గ్రామాల్లో బిల్‌కలెక్టర్‌లు ప్రజలకు అవగాహన కలిస్తూ ఆస్తి పన్ను వసూలు చేస్తున్నారు. ఇప్పటి వరకు రూ.2.70కోట్ల వరకు వసూలు చేశారు. ఇప్పటికే 60 శాతం వసూలు లవ్వగా మార్చి 31లోగా మిగిలిన 40 శాతం వసూలుకు కసరత్తు చేస్తున్నారు. మరో 56 రోజులే గడువున్నందున బిల్‌కలెక్టర్లు వేగం పెంచారు. మున్సిపల్ పరిధిలోని ఫ్యాబ్‌సిటీ, మంఖాల్ పారిశ్రామిక వాడ, హర్డువేరు పార్కు తదితర పరిశ్రమల నుంచి టీఎస్‌ఐఐఎస్ వసూలు చేసిన ఆదాయ పన్ను నుంచి 40 శాతం వాటాగా మున్సిపాలిటీకి అందజేస్తారు.



తుక్కుగూడలో ఆస్తి పన్ను వసూలు చేస్తున్న సిబ్బంది

స్పెషల్ డ్రైవ్ చేస్తున్నాం



మున్సిపాలిటీ పరిధిలో ఆస్తిపన్ను వసూలుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నాం. ప్రజలకు అవగాహన కలిస్తూ ఆదాయ పన్ను వసూలు చేస్తున్నాం. ప్రతి ఒక్కరు తమ గృహ, వ్యాపార సముదాయాల ఆస్తి పన్నును స్వచ్ఛందంగా చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి.

– బి.వెంకట్రామ్, మున్సిపల్ కమిషనర్, తుక్కుగూడ

ఎంపీ ఎన్నికల్లో సత్తా చాటుతాం



ఎండి సాబేర్, కృష్ణయ్యలను సన్మానిస్తున్న రఘుమారెడ్డి

మాజీ ఎంపీపీ కోరుపోలు రఘుమారెడ్డి

మహేశ్వరం: పార్లమెంట్, సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తాచాటుతుందని, పార్టీకి పూర్వవైభవం తెస్తామని మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కోరుపోలు రఘుమారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని ఘట్టుపల్లి, ఆకన్‌పల్లి గ్రామాల్లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి గ్రామ కమిటీలను నియమించారు. ఘట్టుపల్లి అధ్యక్షుడిగా ఎండి సాబేర్, ఆకన్‌పల్లి అధ్యక్షుడిగా ముక్కెర కృష్ణయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతిఒక్కరూ పార్టీ అభ్యర్థుల గెలుపునకు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్, ఆకన్‌పల్లి మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు గద్దగూటి జంగయ్య, మంత్రి అంజయ్య, రాఘవేందర్‌రెడ్డి, యాదగిరి, విజయ్ నాయక్, గురుప్రీత్, రాములు, రమేష్, కుమార్ పలువురు పాల్గొన్నారు.

ఘట్టుపల్లి కాంగ్రెస్ కమిటీ..

గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఎండి సాబేర్, సలహాదారుడిగా ఎర్ర జంగయ్య, మల్లప్ప, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గోవర్ధన్, యాదగిరి, రమేష్, రాజు, చంద్రశేఖర్‌రెడ్డి, చల్మారెడ్డి, అంజయ్య, కుమార్, బుచ్చప్ప, ఖాజాపాషా, ఎండి.మహ్మద్, రాఘవేందర్‌రెడ్డి, రమేష్, సంజీవ, జంగయ్యలను ఎన్నుకున్నారు.

ఆకన్‌పల్లి కాంగ్రెస్ కమిటీ..

కమిటీ అధ్యక్షుడిగా ముక్కెర కృష్ణయ్య, సలహాదారుడిగా బి నర్సింగ్ రావు, ఎ.వెంకట్‌రెడ్డి, శేఖర్, రమేష్, రాములు, కమలమ్మ, అజయ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

తండాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

మండల ఇన్‌చార్జి ఎంపీపీ సునీతా నాయక్

మహేశ్వరం: తండాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని మండల ఇన్‌చార్జి ఎంపీపీ సునీతా నాయక్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కేసీ తండా శ్మశానవాటికలో బోరువేసి మోటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని గిరిజన తండాల్లో తాగునీటి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు వీధి దీపాల ఏర్పాటు చేయించి అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. మండల నిధులను సక్రమంగా ఉపయోగించి గ్రామాలు, అనుబంధ గ్రామాల్లో కూడా అభివృద్ధి పనులు చేపడుతానన్నారు. తండాలు, గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు అంధ్యా నాయక్, మాజీ ఎంపీటీసీ భద్రు నాయక్, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, తండావాసులు గోపాల్ నాయక్, మున్య, శంకర్ నాయక్, రాము నాయక్, లక్ష్మణ్ నాయక్, ధర్మ, తదితరులు పాల్గొన్నారు.



బోరు వేయిస్తున్న సునీతా నాయక్

శాఖలు, అధికారుల పనితీరు బాగుంది



మొయినాబాద్ మండల పరిషత్ సమావేశంలో ఎంపీడీఓ సంధ్యతో మహారాష్ట్ర అధికారుల బృందం

మహారాష్ట్ర జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధుల బృందం కితాబు

మొయినాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలు, అధికారుల పనితీరు బాగుందని మహారాష్ట్ర జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధుల బృందం కితాబిచ్చింది. రాజేంద్రనగర్‌లోని గ్రామీణాభివృద్ధి సంస్థలో ప్రభుత్వ శాఖలు, వాటి పనితీరుపై మహారాష్ట్ర జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధుల బృందం శిక్షణ పొందుతుంది. ఈ శిక్షణలో భాగంగా శనివారం అధికారులు, ప్రజా ప్రతినిధుల బృందం సభ్యులు మొయినాబాద్ మండలంలోని చిలుకూరులో క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. చిలుకూరు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. అక్కడ ఆ గ్రామంలో ఏయే శాఖల అధికారులు ఉంటారు, ఎవరెవరు ఏయే పనులు చేస్తారు? గ్రామస్థాయిలో ప్రజా ప్రతినిధులు ఏయే బాధ్యతలు నిర్వహిస్తారనే విషయాలపై పంచాయతీ అధికారులు, కార్యదర్శులు, ఇతర సిబ్బందితో చర్చించి తెలుసుకున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య ఉండే సమన్వయం, గ్రామ పంచాయతీ స్థాయిలో జరిగే సమావేశాల గురించి తెలుసుకున్నారు. అధ్యయనంలో పూర్తి వివరాలు తెలుసుకున్న అధికారులు, ప్రజాప్రతినిధుల బృందం సభ్యులు మాట్లాడుతూ తెలంగాణలో ప్రభుత్వ శాఖలు, అధికారులు, ప్రజా ప్రతినిధుల పనితీరు బాగుందన్నారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా గ్రామాల్లో చేపట్టే అంతర్గత మురుగు కాలువలు, సీసీ రోడ్లు, పంచాయతీ రోడ్ల నిర్మాణ పనులు బాగున్నాయన్నారు. వారి వెంట టీఎస్‌ఐఆర్‌డీ సీఈఓ ఉమారాణి, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, కారోబార్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



చిలుకూరు గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలిస్తున్న మహారాష్ట్ర అధికారుల బృందం

మొయినాబాద్ రూరల్: మొయినాబాద్ మండలాన్ని సందర్శించిన మహారాష్ట్ర అధికారుల బృందం మొయినాబాద్ మండల పరిషత్ కార్యాలయాన్ని శనివారం సందర్శించింది. తెలంగాణలో పలు అవార్డులు ఎలా వచ్చాయని, వాటిని అధికారులు ఎలా సంపాదించుకున్నారు? అనే కోణంలో అడిగి తెలుసుకున్నారు. మొయినాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సంధ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. మండల అధికారులు పాల్గొని మాట్లాడారు. అభివృద్ధిపై ఎంపీడీఓ సంధ్య మహారాష్ట్ర అధికారుల బృందానికి వివరించారు.

విద్యార్థులకు ప్లేట్లు అందజేత

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండలం వనంపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన అఖిలోద్దీన్ సానియా ఫిర్దోషి ప్లేట్లు, గ్లాసులు, బ్యాగులు, వాటర్ బాటిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తులసికృష్ణ మాట్లాడుతూ గ్రామంలో పనిచేస్తున్న ఆశా కార్యకర్త నూర్జాహన్ బేగమ్ కుమారులు విద్యార్థుల సౌకర్యార్థం రూ.10వేలతో మధ్యాహ్న భోజన కిట్లు అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కవిత, గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు శేఖర్ గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వంతోనే దేశాభివృద్ధి

మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



మాట్లాడుతున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

చేవెళ్ల: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వంతోనే దేశాభివృద్ధి సాధ్యమని చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని వీరయ్యఫంక్షన్‌హాల్‌లో శనివారం మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోదీయే ప్రధానిగా కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో అత్యధిక స్థానాలతో బీజేపీని గెలిపించాలన్నారు. ప్రతిఒక్కరూ పార్టీకోసం కష్టపడి పనిచేయాలని కోరారు. పార్టీ కోసం పని చేసే వారికి పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. గ్రామాల్లో బీజేపీకి బలమైన యువ శక్తి ఉందని ప్రజల్లో బీజేపీ అంటే ప్రత్యేక అభిమానం ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో ప్రతీకార్యకర్త కష్టపడి చేవెళ్ల ఎంపీగా విశ్వేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు పాండురంగారెడ్డి, కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి, కృష్ణగౌడ్, దేవుని శర్వలింగం, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్‌రెడ్డి, మండల దళిత మోర్చా అధ్యక్షుడు అశోక్, ఓబీసీ అధ్యక్షుడు కుమార్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమతో మంచి లాభాలు

సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్



రైతులతో మాట్లాడుతున్న రత్నాకర్

షాబాద్: పాడి పరిశ్రమతో రైతులకు మంచి లాభాలు వస్తాయని సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్ పేర్కొన్నారు. శనివారం షాబాద్ మండల పరిధిలోని రేగడిదోస్వాడ గ్రామంలో పాడి రైతులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుగుణ మాల రైతు ఉత్పత్తి దారుల సంఘం ఏర్పాటు, పాడి రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయంతో పాటు 1లేదా 2 పాడి పశువులను పెంచుకోవాలన్నారు. మిశ్రమ వ్యవసాయ పద్ధతిలో పాడి పశువులను వ్యవసాయ ఉత్పత్తులతో పెంచి అదనపు ఆదాయం, ఉపాధి పొందొచ్చన్నారు. వర్షపాతం లేకపోవడంతో నష్టం జరిగినప్పుడు రైతులకు పాడి పశువుల నుంచి వచ్చే ఆదాయం ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సుగుణ మాల రైతు ఉత్పత్తి దారుల సంఘం డైరెక్టర్లు లింగ, మల్లారెడ్డి, గోపాల్‌రెడ్డి, అంజయ్య, రాములు, రాంచంద్రయ్య, మాధవరెడ్డి, రవీందర్‌రెడ్డి, మల్లారెడ్డి, రాజరత్నం, శంకర్, రథోడ్ తదిరులు పాల్గొన్నారు.

భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభం

మీర్‌పేట: కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ ఓల్డ్ పాశ్‌కాలనీలో రూ.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పైపులైన్ పనులను శనివారం స్థానిక కార్పొరేటర్ ఎనుగుల అనిల్‌యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏళ్ల క్రితం వేసిన పైపులు పాడైపోవడంతో కొంత కాలంగా కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సహకారంతో నిధులు మంజూరు చేయించామని చెప్పారు. వీలైనంత త్వరగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ ఆలయ డైరెక్టర్ మేకల యాదగిరి, కాలనీవాసులు మహమ్మద్‌అలీ, నరసింహ, శ్రీకాంత్‌సాగర్, మురళీరాజా, బషీరాబి శాయిరా, పర్వీనా పాల్గొన్నారు.



పాశ్‌కాలనీలో భూగర్భ డ్రైనేజీ పైపులైన్ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ అనిల్‌యాదవ్

మోదీ పాలనలో పేదలకు ఇబ్బందులు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రాంచందర్

కందుకూరు: పదేళ్ల మోదీ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రాంచందర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు అంకగళ్ల కుమార్ విమర్శించారు. ఫిబ్రవరి 16న నిర్వహించనున్న గ్రామీణబంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ.. శనివారం ఆకుల మైలారం గ్రామంలో ఇంటింటికీ కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పదేళ్ల ముందున్న ధరలు.. ప్రస్తుత మార్కెట్ ధరలను చూస్తే మోదీ నిరంకుశ పాలన అవగతమవుతుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేలా నిర్వహించనున్న బంద్‌ను కార్మిక, కర్షకులు, రైతులు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నోముల నరసింహ, శ్రీరాములు, కాళిదాసు, మహేందర్, జంగయ్య, శివయ్య, ఐలమ్మ, రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు పాల్గొన్నారు.

చెరువులోకి రసాయన వ్యర్థాలు

- మృత్యువాత పడుతున్న చేపలు
- ఆందోళనలో పెంపకందారులు

పహాడీషరీఫ్: జల్‌పల్లి పెద్ద చెరువులోకి కొందరు వ్యాపారులు రసాయన వ్యర్థాలు వదులుతుండడంతో చేపలు మృత్యువాత పడుతున్నాయి. చెరువు ఒడ్డువైపు గతంలో నిర్మించిన మజీద్ పక్కనే కొందరు వ్యక్తులు చెరువును మట్టితో నింపి అక్రమంగా గత కొన్నాళ్లుగా ప్లాస్టిక్ రీసైక్లింగ్ పరిశ్రమను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వెలువడుతున్న వ్యర్థాలను నేరుగా చెరువులోకి వదులుతున్నారు. ఈ కారణంగా స్వచ్ఛమైన చెరువు నీటిపై రసాయన వ్యర్థాలు బుడగలుగా దర్శనమిస్తున్నాయి. రెండు మూడు కిలోల బరువు ఉన్న చేపలు ఈ రసాయన వ్యర్థాల కారణంగా మృతి చెందుతుండడంతో స్థానిక చేపల పెంపకందారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలోనూ ఇలాంటి రసాయనాలతో ఏకంగా నీరంతా నలుపుగా మారిన విషయం తెలిసిందే. చెరువును కబ్జా చేస్తూ....అక్రమ పరిశ్రమలను ఏర్పాటు చేస్తుండడం చెరువు ఉనికికే ప్రమాదకరంగా మారుతోందని గ్రామస్థులంటున్నారు. చెరువులో కొనసాగుతున్న ఈ కాలుష్య పరిశ్రమను వెంటనే మూసేయాలని కోరుతున్నారు.



చెరువులో కలిసిన రసాయన వ్యర్థాలను చూపుతున్న చేపల పెంపకందారులు

ఘనంగా స్వపరిపాలన

కందుకూరు: మండల పరిధిలోని గూడూరు జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు, అధికారులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. హెచ్‌ఎంగా హరిప్రియ, డీఈఓగా శ్రీజ, ఎంఈఓగా ఉష తదితరులు వ్యవహరించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కిషన్ మాట్లాడుతూ.. క్రమశిక్షణ, పట్టుదలతో బాగా చదివి భవిష్యత్‌లో మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆయూబ్, మృణాళిని, వెంకటేశం, ఎంబీ బషీర్, శ్రీదేవి, ఓంకారం పాల్గొన్నారు.



స్వయంపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

జూనియర్ కళాశాల ఏర్పాటు చేయండి

ఏబీవీపీ మండల కన్వీనర్ నరేష్‌చారి

కొత్తూరు: కొత్తూరు మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసే విధంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవ తీసుకోవాలని ఏబీవీపీ మండల కన్వీనర్ నరేష్‌చారి పేర్కొన్నారు. శనివారం మండలకేంద్రంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానికంగా జూనియర్ కళాశాల లేని కారణంగా పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది విద్యార్థులు ఉన్నత విద్య కోసం నిత్యం బస్సుల్లో షాద్‌నగర్, శంషాబాద్, హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాలకు ఇబ్బందులు పడుతూ వెళ్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు కళాశాలకు వెళ్లే సమయంలో సరైన రవాణా సౌకర్యం లేక ఇబ్బందులకు గురవుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ సమస్యలను గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఇక్కడ కళాశాల ఏర్పాటు చేయని యెడల ఏబీవీపీ ఆధ్వర్యంలో విడతల వారీగా ధర్నా, ఆందోళనలు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు, ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వెంటనే కళాశాల ఏర్పాటు చేసేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శివకుమార్‌చారి, హర్షకుమార్, సుమిత్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నరేష్‌చారి

లక్కీడ్రా పేరిట నగదు వసూలు

పోలీసులకు ఫిర్యాదు

మీర్‌పేట: లక్కీడ్రా పేరిట విలువైన బహుమతులు ఇస్తామని నగదు వసూలు చేసి మోసం చేశారని బాధితులు పోలీసులను ఆశ్రయించారు. ఈ సంఘటన మీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ కాశీవిశ్వనాథ్ తెలిపిన వివరాల ప్రకారం.. మీర్‌పేట ప్రశాంతిహిల్స్ ప్రధాన రహదారిలో మదన్‌కుమార్‌గౌడ్ కొంత కాలంగా డీఎంఎస్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ నడుపుతున్నాడు. 15 నెలల పాటు ప్రతీ నెలా రూ.1,100 చెల్లిస్తే డ్రాలో విలువైన వస్తువులను గెలుచుకోవచ్చని, గెలుపొందిన వారు తదుపరి నెల డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని స్థానికులను నమ్మించాడు. దీంతో మీర్‌పేటకు చెందిన దీపిక, భారతి, నందినిలు ప్రతినెలా డబ్బులు చెల్లిస్తూ వచ్చారు. అయినా డ్రా తీయకపోగా, యజమాని మదన్‌కుమార్‌గౌడ్‌ను సంప్రదించినా స్పందించలేదు. దీంతో మోసపోయినట్లు వారు గ్రహించారు. వెంటనే వారు డీఎంఎస్ సంస్థ యజమానిపై చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు. ఈ స్కీమ్‌లో వంద మందికిపైగా బాధితుల నుంచి సుమారు రూ.40 లక్షల వరకు వసూలు చేసి ఉంటారని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.